గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

సి.ఎం.ఏ.ఎం.పి.నెంబర్లు.1060 మరియు 1061/2016తో పాటు

మరియు

సి.ఎం.ఏ.నెంబరు.396/2016

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది –

ఉమ్మడి ఉత్తర్వులు :( *గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి ద్వారా వెలువరించబడినది.)*

అప్పీలుదారుని మరియు ప్రతివాది నెం.1ల యొక్క వివాహమును రద్దు చేయుచూ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, తిరుపతి హెచ్ఎం ఓపి.నెం.59/2012లో, 21-04-2016న ఇచ్చిన తీర్పును వ్యతిరేకంగా, మొదటి ప్రతివాది భార్య, ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలును దాఖలు చేసెను.

1955, హిందూ వివాహ చట్టం సెక్షన్-13(1)(ఐ) (ఐఏ) (క్లుప్తంగా 'చట్టం') క్రింద వేసిన హెచ్ఎం ఓపి.నెం.59/2012ను చట్టం, సెక్షన్-13-బి క్రింద వేసినదిగా, మార్చుటకు అనుమతి కోరుతూ, అప్పీలు దారు సి.ఎం.ఎం.పి. నెం.1060/2016ను దాఖలు చేసెను.

చట్టం, సెక్షన్-13-బి క్రింద, పరస్పర అంగీకారము ద్వారా వివాహము రద్దు కొరకు డిక్రీ జారీ చేయుటకు, సి.ఎం.పి.నెం.1061/2016 దాఖలు చేసెను.

వివాహమును రద్దు చేయుచూ డిక్రీ ఇవ్వవలెనని కోరిన షరతులు కలిగియున్న ఉమ్మడి మెమోను, సి.ఎం.ఏ.ఎం.పి.నెం.1061/2016తో పాటు దాఖలు చేసెను.

విచారణ సమయంలో, అప్పీలుదారు మరియు ప్రతివాది నెం.1 ఇద్దరూ వ్యక్తి గతంగా వారి సంబంధిత న్యాయవాదులతో హాజరైనారు.

ఇరు కక్షిదారులు, స్వతంత్ర నిర్ణయము మరియు అంగీకారముతో, ఇరువురు, రాజీ పడినట్లుగా కోర్టుకు తెలియ చేసినారు.

శ్రీ.టి.బాలాజి, ప్రతివాది నెం.1 యొక్క విద్యావంతుడైన న్యాయవాది, పూర్తి మరియు అంతిమ పరిష్కారముగా రూ.5 లక్షలు రూపాయలకు ఒక్కొకటి చొప్పున రెండు (మొత్తం 10 లక్షల రూపాయలను మాత్రమే ) డిమాండ్ డ్రాఫ్ట్లను అప్పీలుదారునికి అందచేసెను.

అప్పీలుదారు, ఇక పిమ్మట, ప్రతివాది నెం.1కు వ్యతిరేకముగా ఆమెకు ఏవిధమైన, దావాలు ఉండవని కోర్టుకు తెలియపర్చేను.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, రెండు సి.ఎం.ఏ.ఎం.పి.లు అనుకూలంగా పరిష్కరించబడినవి.సి.ఎం.ఏ.ఎం.పి.నెం.1061/2016తోపాటుగా వేసిన రాజీ షరతులకు లోబడి, చట్టము, సెక్షన్ 13–బి క్రింద, పరస్పర అంగీకారము ద్వారా, అప్పీలుదారు మరియు ప్రతివాది నెం.1 మధ్య వివాహమును రద్దు చేయుచూ, అప్పీలుకు వచ్చియున్న డిక్రీ సవరించబడినది

ఆ ప్రకారంగా, అప్పీలు పరిష్కరించబడినది

అప్పీలు పరిష్కరించబడిన క్రమంలో మధ్యంతర ఉత్తర్వు కొరకు, అప్పీలుదారు వేసియున్నసి.ఎం.ఏ. ఎం.పి.771/2016 నిష్ఫలమైనదిగా పరిష్కరించబడినది.

__________________________

*న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి*

__________________________

*న్యాయమూర్తి, జి. శ్యామ్ ప్రసాద్*

*15 జూలై, 2016*